క్లుప్తంగా

నేత్ర, అవయవ దానాలపై అవగాహన



నెల్లూరురూరల్: నగరంలోని పొదలకూరురోడ్డు జెడ్పీ హైస్కూల్ ఆవరణంలో జెడ్పీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిండు నూరేళ్ల వర్ధిల్లు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. నెల్లూరు లయన్స్ క్లబ్, జనవిజ్ఞాన వేదికకు చెందిన సుకుమార్‌రెడ్డి, బ్రహ్మం, సుబ్బారావు, విజయ నేత్ర, అవయవ దానాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఫిబ్రవరిలో పుట్టిన వాకర్స్ సభ్యులు కోదండపాణి, శశికళ, మాధవిని సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఖాసీం సమన్వయకర్తగా వ్యవహరించగా, లయన్స్ కృష్ణమూర్తి, శ్రీధర్, సురేష్, ఆంజనేయులు, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మెట్టు సుధాకర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, ఖాజామస్తాన్, చెంచయ్య, మేరిబ్లెసింగ్‌టన్, ఎస్తేరురాణి, సుజన, ప్రసాద్, రాజగోపాల్, అనంతరావు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆరోగ్యంపై అవగాహన సదస్సును ఆదివారం నిర్వహించారు. ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు కిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గుండె వ్యాధి నిపుణులు సీఎస్ శ్రీనివాసరాజు హాజరై ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. డాక్టర్ కే సత్యనాథ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీ రామారావు, కార్యదర్శి జీవీ సురేంద్రబాబు, ట్రెజరర్ ఏ సాయిరాం పాల్గొన్నారు.

'అపోలో'లో సిరామిక్ ఇంప్లాంట్స్



నెల్లూరు సిటీ: నగరంలోని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో మోకాలి శస్త్రచికిత్సల్లో 100 శాతం సురక్షితమైన సిరామిక్ ఇంప్లాంట్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ ఆస్పత్రి జాయింట్ రీప్లేస్‌మెంట్ అండ్ ఆర్థోస్కోపీ సర్జన్ మదన్‌మోహన్‌రెడ్డి, ఆర్థోపెడిక్ సర్జన్ పమ్మి కార్తీక్‌రెడ్డి తెలిపారు. ఆదివారం వారు అపోలో ఆస్పత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు మోకాలి శస్త్రచికిత్సల్లో వినియోగిస్తున్న గోల్డ్, సిల్వర్ ఇంప్లాంట్స్‌తో ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నందున వంద శాతం సురక్షితమైన సిరామిక్ ఇంప్లాంట్స్‌ను తీసుకొచ్చామని తెలిపారు. వైద్యులు శ్రీనివాస్, ప్రవీణ్, ఆదిత్య, షాహుల్ పాల్గొన్నారు.

చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి



నెల్లూరు(టౌన్): విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. కస్తూర్బా కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన హిమాలయ స్కూల్ వార్షిక వేడుకలకు ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీని స్కూల్ యాజమాన్యం సత్కరించింది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కరస్పాండెంట్ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో వివేకానంద వాకర్స్ అసోసియేషన్ సహకారంతో ఆదివారం 200 మందికి అన్నదానం చేశారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీవీ సుబ్బరాజు, కార్యదర్శులు స్వర్ణ, రమేష్ బాబు, ట్రెజరర్ కే జయదేవ్, సభ్యులు పాలొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



నెల్లూరురూరల్: రూరల్ మండలం ఆమంచర్ల సచివాలయంలో దీపక్ ఈఎన్‌టీ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. వైద్యులు దీపక్ చౌదరి, కార్తీక్ రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు జీ వెంకటేశ్వర్లునాయుడు, రత్నయ్య, శ్రీనివాసులునాయుడు, సురేంద్రరెడ్డి, శివాజీనాయుడు, గోపాల్‌రెడ్డి, కరిముల్లా, నారయ్యయాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జోరు.. సంక్షేమ హోరు



వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్



కాకుపల్లి సచివాలయం



కాకుపల్లిలో నిర్మించిన సీసీరోడ్డు

డీబీటీ లబ్ధి ఇలా..		
పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ)
అమ్మఒడి	349	1,47,72,132
విద్యాదీవెన	260	97,54,015
వసతిదీవెన	210	35,13,958
రైతు భరోసా	265	1,28,21,500
వైఎస్సార్ పంట బీమా	71	36,282
రైతులకు సున్నావడ్డీ రుణాలు	772	29,22,510
వైఎస్సార్ పెన్షన్ కానుక	593	5,81,22,000
వైఎస్సార్ చేయూత	231	1,00,68,750
అసరా	574	1,98,66,965
కాపునేస్తం	10	4,35,000
ఈబీసీనేస్తం	54	14,25,000
వైఎస్సార్ఆరోగ్యశ్రీ ఆసరా	85	8,45,825
హౌసింగ్	24	29,88,357
వైఎసాస్సార్ బీమా	8	9,85,000
వాహనమిత్ర	51	13,70,000
కోవిడ్ సాయం	945	2,45,000
చేదోడు	22	5,30,000
జగనన్న తోడు వడ్డీ	62	27,586

- కాకుపల్లి సచివాలయం పరిధిలో రూ.20.80 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి
- డీబీటీ ద్వారా రూ.14.94 కోట్లు
- నాన్ డీబీటీ ద్వారా రూ.4.30 కోట్లు లబ్ధి
- రూ.1.55 కోట్లతో మౌలిక వసతుల కల్పన



నెల్లూరురూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ఓ వైపు సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూనే..మరోవైపు కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతోంది. ప్రభుత్వం సంక్షేమ పథకాలకు సంబంధించిన నగదును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తోంది. తద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయి. గ్రామ సచివాలయాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఎంతో దోహద పడుతున్నాయి. ఆయా ప్రాంతాల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమవుతున్నాయి. కుల,మతాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి.

ప్రగతి పథంలో కాకుపల్లి, కలివెలపాళెం పంచాయతీలు

కాకుపల్లి సచివాలయం పరిధిలో కాకుపల్లితో పాటు కలివెలపాళెం పంచాయతీలు ఉన్నా యి. వాటి పరిధిలో కాకుపల్లి, లింగాయపాళెం, నందమూరినగర్, సామాంతులవారితోపు, కలివెలపాళెం గ్రామాలు ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ తరఫున రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీ ఫిరాయించిన నేపథ్యంలో నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్తగా బాధ్యతలు చేపట్టడంతో కాకుపల్లి, కలివెలపాళెం పంచాయతీలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయి. గత టీడీపీ పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని ఈ పంచాయతీల్లో ప్రస్తుతం సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులు జరిగాయి. మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారా గ్రామంలోని వందలాది మందికి లబ్ధి చేకూరి ఎంతో సంతోషంగా జీవిస్తున్నారు. గత నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మ ఒడి, జగనన్న విద్యాదీవెన, రైతు భరోసా, వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, పొదుపు మహిళలకు సున్నావడ్డీ, ఈబీసీ నేస్తం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ఆసరా, హౌసింగ్, వైఎస్సార్ బీమా, వాహనమిత్ర, చేదోడు, నేతన్న నేస్తం, రైతులకు సున్నా వడ్డీ రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ, జగనన్న తోడు, కల్యాణమస్తు, కాపునేస్తం తదితర సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది రూపాయల ప్రయోజనం చేకూరింది. రెండు పంచాయతీల పరిధిలోని ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా సుమారు రూ.19 కోట్ల మేర లబ్ధి చేకూరింది.

రూ.1.55 కోట్లతో మౌలిక వసతుల కల్పన

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కాకుపల్లి, కలివెలపాళెం పంచాయతీల పరిధిలో1,55 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులు కల్పించారు. ప్రజారోగ్యానికి భరోసా కల్పిస్తూ రూ.75.97 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు రూ.20 లక్షలతో అత్యవసర పనులు చేపట్టారు. రూ.40 లక్షలతో సచివాలయ భవన నిర్మాణం చేపట్టారు. సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించారు. ఈ అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది



మా గ్రామం ఎంతో అభివృద్ధి చెందింది. మా ఊర్లో ప్రభుత్వం సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించడంతో పాటు పలు అభివృద్ధి పనులను చేపట్టింది. సచివాలయం, విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల ఏర్పాటుతో ప్రభుత్వ, ఆరోగ్య సేవలు ఇంటి వద్దే అందుతున్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్నివర్గాల వారికి అండగా నిలుస్తోంది.

–ఆడిపూడి బుజ్జమ్మ కాకుపల్లి

మట్టిరోడ్లు లేకుండా సీసీరోడ్లు నిర్మించారు



గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయి. ఈ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయి. గ్రామంలో మట్టిరోడ్లు లేకుండా సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు.

–రణదీప్‌చంద్, కాకుపల్లి

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా



మా కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయి. అమ్మఒడి, వైఎస్సార్ ఆసరాతో పాటు వైఎస్సార్ జగనన్న కాలనీలో ఇంటి స్థలం వచ్చింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో మా కుటుంబానికి ఆర్థిక భరోసా లభించింది.

–ఇండ్ల ఏడుకొండలు, కలివెలపాళెం

ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి



గతంతో పోల్చుకుంటే ప్రస్తుత ప్రభుత్వ పాలనలో కాకుపల్లి పంచాయతీ పరిధిలో ఎంతో అభివృద్ధి జరిగింది. మౌలిక వసతుల కల్పనకు తగిన నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ శరవేగంగా పనులు చేపడుతున్నారు. కాకుపల్లి సచివాలయం పరిధిలో అభివృద్ధితో పాటు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయి. తన హయాంలోనే ఇంతటి అభివృద్ధి జరగడంతో ఎంతో సంతోషంగా ఉంది.

–కోసూరు సుభాషిణి, సర్పంచ్, కాకుపల్లి

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా



నగరంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఖలీల్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేసి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నగర నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, డిప్యూటీ మేయర్ ఖలీల్‌అహ్మద్ అన్నారు. నగరంలోని 48వ డివిజన్,13వ డివిజన్ పరిధిలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాలని చూస్తున్నారన్నారు. నగర నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే అనిల్‌కుమయార్‌యాదవ్ అన్ని విధాలా కృషి చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాన్యుడినైన తనను నగర నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో యలమవారిదిన్నె ప్రాంతంలో విద్యుత్ కోతలు ఎక్కువగా ఉండేవని, తమ ప్రభుత్వం వచ్చాక నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని నారాయణ గొప్పలు చెబుతున్నారన్నారు. కానీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ హయాంలోనే నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సిద్దిక్, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్మించి మోసం చేయడం చంద్రబాబు నైజం



విలేకరులతో మాట్లాడుతున్న సమీర్‌ఖాన్

నెల్లూరు(బారకాసు): నమ్మించి మోసం చేయడం టీడీపీ అధినేత చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ మైనార్టీ నేత సమీర్‌ఖాన్ అన్నారు. నగరంలోని డీఆర్ ఉత్తమ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోషల్ మీడియాలో తాను పార్టీ మారుతున్నానని, టీడీపీలోకి వెళ్తున్నానని వస్తున్న తప్పుడు వార్తలను ఆయన కొట్టిపారేశారు. తాను పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. మైనార్టీలకు అండగా నిలిచే వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ తాను నెల్లూరులో గెలిచినట్లు కలలు కంటున్నారని, నగర నియోజకవర్గంలో గెలవాలంటే మైనార్టీల ఓట్లు కీలకమన్న విషయాన్ని ఆయన తెలుసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నగర నియోజకవర్గం నుంచి తొలిసారిగా ముస్లిం మైనార్టీకి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పిస్తే ఓర్వలేక అనేక మంది విమర్శలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ తప్ప మిగిలిన పార్టీలన్నీ మైనార్టీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయన్నారు. నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో నెల్లూరు నగరం, రూరల్‌లో వైఎస్సార్‌సీపీ గెలుపొందడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో త్యాగరాజస్వామి ఆరాధన



త్యాగరాజ కృతులను ఆలపిస్తున్న కళాకారులు

నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో త్యాగరాజస్వామి ఆరాధనా మహోత్సవాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం సీతారామ లక్ష్మణ సమేత హనుమంతునికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు స్థానిక సంగీత కళాకారులతో త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనల గానం, 4 గంటలకు వయోలిన్ ద్వయం, సింహపురి వీణాత్రయం, వారి శిష్యబృందం 25 మంది, వీణవైణికులచే నాదనీరాజనం జరిగింది. అనంతరం సంగీత గురువారం, వారి శిష్యబృందం వంద మంది సంగీత కళాకారులు త్యాగరాజ దివ్యనామ సంకీర్తనలను ఆలపించారు. సంగీత కళాకారిణి శ్రీలక్ష్మీకామాక్షి బృందం పంచరత్న కీర్తనలను గానం చేశారు. పద్మాచక్రవర్తి, హేమలక్ష్మి , నాగలక్ష్మిచే వీణాత్రయం జరిగింది. సీతారామస్వామి మందిరం, వాకాటి నరసయ్య, త్యాగరాజ కల్యాణ మండపం నిర్వాహకులు అమర మోహన్‌రావు, అమర్తనూరు వెంకటేశ్వర్లుగుప్త, ఎంపీ ఆంజనేయులు, ఎస్వీ రత్నం, ఎస్ వెంకయ్య, సీహెచ్.సుబ్రహ్మణ్యం, అద్దేపల్లి సుబ్బారావు, ఎస్ పూర్ణచంద్రరావు, ఎం సూర్యనారాయణ, పీ ఆంజనేయులు పర్యవేక్షించారు.

శ్రీరామునిలా శ్రీకృష్ణుడు ధర్మస్వరూపుడు



నెల్లూరు(బృందావనం): శ్రీరామచంద్రునిలా శ్రీకృష్ణుడు ధర్మస్వరూపుడని ప్రముఖ వక్త ఆంధ్రోపన్యాసకుడు డాక్టర్ సాయికుమార్‌రెడ్డి తెలిపారు. ఆంధ్రా వాల్మీకి పోలూరి హనుమజానకీ రామశర్మ శతజయంతి ఉత్సవాల నాల్గో సమావేశాన్ని పురమందిరంలోని వర్ధమాన సమాజం హాల్లో ఆదివారం నిర్వహించారు. పద్యకళా పరిషత్ అధ్యక్షుడు మెట్టు రామచంద్రా ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వాసుదేవ కథాసుధ గ్రంథంపై సాయికుమార్‌రెడ్డి ఉపన్యసించారు. ఈ సందర్భంగా హనుమజానకీశర్మ రచించిన భారతీయ సాహిత్య సంస్కృతి ప్రకాశం గ్రంథాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయికుమార్‌రెడ్డిని సత్కరించారు. నిర్వాహకులు చీమకుర్తి వెంకటేశ్వరరావు, నలుబోలు బలరామయ్యనాయుడు, వేదం రామకృష్ణారెడ్డి, ఏ జయప్రకాష్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ సమావేశం



నెల్లూరు(బృందావనం): ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశాన్ని నగరంలోని ఆచారివీధిలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ మంజీరా బండి ఆరోగ్య, చర్మ సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమెతో పాటు ఫిబ్రవరిలో పుట్టిన సీనియర్ సిటిజన్లను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీధర్,నిర్వాహకులు సీ కృష్ణమూర్తి, సుబ్బారావు, ఎల్ఎం మురళీకృష్ణ, ఎస్ సంతోష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జనార్దన్‌రెడ్డికాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని డీసీసీ అధ్యక్షుడు దేవకుమార్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. 53, 54 డివిజన్ల పార్టీ ఇన్‌చార్జి నరసాపురం ప్రసాద్, నాయకులు మీరామెహిద్దీన్, శ్రీనివాసులరెడ్డి, ఫయాజ్, అల్లావుద్దీన్, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో జనసేన నాయకుల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఖలీల్‌అహ్మద్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన జనసేన నాయకులు దాసరి వెంకటరమణ,మాధురి, ఊటుకూరు రమేష్ వారి మిత్రబృందం 150 మందితో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం ఎన్టీఆర్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర నియోజకవర్గ సమన్వయకర్త ఎండీ ఖలీల్‌అహ్మద్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులైన జనసేన నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరడం శుభపరిణామమన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఖలీల్‌అహ్మద్ మాట్లాడుతూ టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మైనార్టీనేతనైన తనను విమర్శించే అర్హత ఆయనకు లేదన్నారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ఎదిగిన తారు రెండుసార్లు కార్పొరేటర్‌గా గెలుపొందానని, డిప్యూటీ మేయర్, నగర నియోజకవర్గ సమన్వయకర్తను అయ్యానన్నారు. నీతినిజాయితీగా ఉండడం వల్లే నేడు ఈ స్థాయికి చేరుకోగలిగానన్నారు. ఏ రోజూ ఎన్నికల్లో గెలవని ఆనం వెంకటరమణారెడ్డి తనను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్పొరేటర్ గోతం అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు, నూతనంగా పార్టీలో చేరిన చిన్ని, పృథ్వీ, ఎస్ రమేష్, స్వామి, మురళీకృష్ణ, ఎం వేణు, కొండా లక్ష్మణ్, వెంకటసాయికుమార్, టీ కుమార్, కొండా రాము, చందు తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తును పరిశీలించిన ఏఎస్పీ



నెల్లూరు(క్రైమ్): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 80 కేంద్రాల్లో గ్రూప్–2 పరీక్షను ఆదివారం నిర్వహించారు. నగరంలోని సర్వోదయ, నారాయణ, వీఆర్, అల్‌హుదాపాలిటెక్నిక్ కళాశాలల కేంద్రాల వద్ద బందోబస్తును ఏఎస్పీ సీహెచ్ సౌజన్య పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మాస్టర్ అథ్లెట్స్‌కు పతకాల పంట



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నెల్లూరు మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ అథ్లెట్స్ జాతీయస్థాయి పోటీల్లో రాణించి అత్యధిక పతకాలు సాధించారని ఆ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు నిర్మల నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం దర్గామిట్టలోని అసోసియేషన్ కార్యాలయంలో జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన మాస్టర్ అథ్లెట్స్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు పూణేలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పదిహేను పతకాలను సాధించడం అభినందనీయమన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు రత్నర, కార్యదర్శ కోటేశ్వరమ్మ, జాయింట్ సెక్రటరీ ప్రసాద్‌బాబు, సాయిరాం, మహీపతి, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్‌లో స్పందన

నెల్లూరు(బారకాసు): కార్పొరేషన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ వికాస్‌మర్మత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం సమావేశ మందిరంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు.

ఆర్థిక సాయం



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురంలోని పునరావాసకాలనీకి చెందిన దివ్యాంగుడు ఎం శివకుమార్(30) ఆదివారం రైలు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో మృతి చెందారు. నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పరామర్శించి రూ.10 వేలు సాయం అందజేశారు.